

# చెదిరిన బాల్యం

— మువ్వా వెంకట రామిరెడ్డి

నాపేరు కిరణ్. ఒక కిరాతకుడికి జన్మనిస్తున్నామని కలలోనైనా ఊహించని తల్లిదండ్రులు పదిహేనేళ్ళక్రితం నన్ను కన్నారు.

నా ఈ ప్రపంచం పోర్టబుల్ టీవీ పెట్టెలాగా చాలా చిన్నది. ఈ నాలుగ్గోడలూ నా నేస్తాలు. ఊచల్లోంచి కనిపించే ఎడారిలాంటి వరండా, అప్పుడప్పుడూ బూట్లు టకటకలాండించుకుంటూ నడిచిపోయే సెంట్రీలు, ఉండుండీ పక్కగదుల్లోంచి వినిపించే ఖైదీల బాధల పాటల పల్లకీ నాకు బంధువులు. యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ జడ్జీగారు పలికిన మాటలు బయటి ప్రపంచంలో నేను విన్న ఆఖరి ఆప్తవ్యాక్యం.

మాకు టీవీలేదు. అమ్మ ఎప్పుడన్నా టీవీ చూసేందుకు పక్క వాళ్ళింటికి వెళ్తుండేది. ఆమెను పిల్చుకురావడానికని వెళ్ళినప్పుడు కొద్దిసేపు పాటలు చూసేవాణ్ని. భలే వినోదంగా తోచేది. సెలవు రోజు ఒకటి, రెండు గంటలు టీవీ వద్దకు వెళ్ళడం మొదలుపెట్టాను. అందులో ఏదో ఆనందం కనిపించేది. అయినా దానికి బానిసను మాత్రం కాలేదు.

నిజమే. నాకీ శిక్ష సమంజసమే. కానీ నా లోలోపల ఒక సంగర్షణ కెరటంలా ఎగిసిపడుతోంది. చురుగ్గా ఆలోచించడం మానుకోని మస్తిష్కం జరిగిన తప్పిదానికి మౌలిక కారణాల కోసం అన్వేషిస్తోంది. నాలా పశువులుగా రూపాంతరం చెందుతున్న బాల నేరగాళ్ళ నేపథ్యంలోని విధ్వంసం విశ్వరూపాన్ని బొమ్మ కట్టించాలన్న తపన! నన్ను నిలువెల్లా కుదిపేస్తున్న ఆక్రోశాన్ని ఇక అట్టే కాలం అణచుకోలేక నా స్వరం విప్పుతున్నాను. మీకు నా కథ వినిపించే ధైర్యం చేస్తున్నాను.

అతి సాధారణ కుటుంబంలో పుట్టాన్నేను. నాన్న ఒక పత్రికాఫీసులో అటెండరుగా పనిచేసేవాడు. నన్ను మంచిస్కూల్లో ఇంగ్లీషుమీడియంలో చేర్పించాడు. అయిదు తరగతులు దాటాను. ధారాళంగా కాకపోయినా ఇంగ్లీషులో మాట్లాడగలిగేవాణ్ణి. ర్యాంకుల పోటీలో ముందుండేవాణ్ణి. ఎప్పుడైనా తొంభైఐదు శాతానికి తగ్గితే గుక్కపట్టి ఏడ్చేవాణ్ని. అమ్మానాన్నలు బుజ్జగించేవాళ్ళు. మరేం ఫర్లేదని అక్కున చేర్చుకునేవాళ్ళు. స్కూల్లో నా ఫ్రెండ్స్ చాలామంది వాపోయేలాగా మా అమ్మానాన్నలు చదువువిషయంలో నన్ను పీడించేవాళ్ళుకాదు. ర్యాంకుల పోటీలో ప్రథమ స్థానం కోసం హింసించేవాళ్ళుకాదు.

ఎంచక్కా ఆడుకోమనేవాళ్ళు. స్కూలు వదిలాక ఇంటికొచ్చేటప్పుడు చాలామంది పిల్లలు టీవీ ఉన్న ఇళ్లల్లో దూరేవాళ్ళు. కొంతమందిలోనికి రానీయకుండా తలుపులు వేసేవాళ్ళు. అయినా అరుగులెక్కి కిటికీల్లోంచి చూసేవాళ్ళు. వీపున పుస్తకాల సంచులు వేలాడుతుండగా రెండు చేతుల్లో ఊచల్ని గట్టిగాపట్టుకొని కిటికీ అంచున పాదాలుంచి అలా గంటలతరబడి ఎలా నిలబడగలిగేవారో నాకర్థమయ్యేది కాదు. నాకది నచ్చదు.

మాకు టీవీలేదు. అమ్మ ఎప్పుడన్నా టీవీ చూసేందుకు పక్క వాళ్ళింటికి వెళ్తుండేది. ఆమెను పిల్చుకురావడానికని వెళ్ళినప్పుడు కొద్దిసేపు పాటలు చూసేవాణ్ని. భలే వినోదంగా తోచేది. సెలవు రోజు ఒకటి, రెండు గంటలు టీవీ వద్దకు వెళ్ళడం మొదలుపెట్టాను. అందులో ఏదో ఆనందం కనిపించేది. అయినా దానికి బానిసను మాత్రం కాలేదు.

ఏడో తరగతిలో అర్ధసంవత్సర పరీక్షలు ముగిశాయి. ప్రోగ్రెస్ రిపోర్టు చేతికొచ్చింది. క్లాసులోనే బావురుమని ఏడ్చేశాను. ఇరవై మూడోర్యాంకు! జరగరాని దారుణమేదో జరిగినట్లు, జీవితాన్ని భయంకరమైన విషాదమేదో కబళించినట్లు నాలోంచి దుఃఖం ఉవ్వెత్తున పొంగుకొచ్చింది. మిత్రులు ఓదార్చారు. సాయంత్రం ఇంటికి చేరాను—ఏడ్చీఏడ్చీ ఉబ్బిపోయిన కళ్ళతో, నన్ను చూసి అమ్మ కంగారుపడింది. ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని 'ఏమైంది కన్నా?' అంటూ ప్రశ్నించింది. విషయం చెప్పిరిపోర్టు చేతికిచ్చాను.

'పిచ్చి తండ్రీ! దీనికేఇంత ఇదైపోవాలా' అంటూ అక్కున చేర్చుకుంది. చల్లటి నీళ్ళతో ముఖం కడిగి, మొక్కజొన్నపొత్తు కాల్చి ఇచ్చింది.

తింటున్నానన్నమాటే గానీ నాలో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. ఈ విషయంలో మాత్రం నాన్న క్షమిస్తాడన్న నమ్మకం నాకు లేదు. ఆయనంటే మొదట్నుంచీ నాకు భయం. ఆయన ప్రతిరోజూ సాయంత్రం నాలుగ్గంటలకు డ్యూటీకి వెళ్ళి రాత్రి ఒంటిగంటకు ఇంటికొస్తారు. మధ్యలో భోజనానికి వచ్చేసరికి ఎప్పుడన్నా నేను మెలకువుగా ఉంటే నాలుగైదు నిమిషాలు నాతో గడిపేవారు. ఉదయం ఆయన లేకవకముందే నేను స్కూలుకు వెళ్ళేవాణ్ని.

రాత్రి తొమ్మిదిదాటాక నాన్న భోజనానికి వచ్చారు. భోంచేస్తుండగా అమ్మ మెల్లిగ విషయం చెప్పింది. మెలకువగా ఉంటే కోప్పడతారేమోనన్న భయంతోనేను నిద్ర నటిస్తున్నాను. వాళ్ళ సంభాషణ నాకు వినిపిస్తూనే ఉంది.

"భోంచేశాడా బాబు?" నాన్న ప్రశ్న.

"ఏదో తిన్నాడనిపించాడు. అదీ బతిమిలాడితే. పిచ్చివెధవ— మీరు తిడతారని ఎంత మధనపడుతున్నాడో" అమ్మ సమాధానం.

భోజనం ముగించి నాన్న నా దగ్గరికి కొచ్చారు. మంచం మీద కూచొని నుదిటి మీద చెయ్యేశారు.

"గాడ్! కాలిపోతోంది శాంతి"

"ఏమిటండీ! ఇంతకుముందు వరకూ బాగానే ఉన్నాడుగా" అంటూ అమ్మ కంగారుగా వచ్చి షర్టు పైకెత్తి నా పొట్టమీద చెయ్యి పెట్టింది.


"హమ్మో ! హమ్మో ! జ్వరం పేలిపోతోంది. నా చిట్టి తండ్రికి" అమ్మను దిగులు కమ్ముకుంది.

నాన్న నన్ను భుజాల మీదికెత్తుకున్నారు. ఇంటికి తాళమైనా వెయ్యకుండా అమ్మ అనుసరించింది.

బయటకు రాగానే వీధిలైట్లు ఆరిపోయాయి. కారు చీకటి వ్యాపించింది. అమ్మ మళ్ళీ లోపలికి వెళ్ళి లాంతరు వెలిగించుకుని తెచ్చింది. మా వీధి చివర్న ఓ చిన్న ఆస్పత్రి ఉంది. కళ్ళు విప్పి చూశాను.

లాంతరు పట్టుకుని అమ్మ —నాన్న పక్కనే నడుస్తోంది. అదుర్దాగా నడుస్తున్న అమ్మానాన్నల వెనుక పొడవాటి నీడలు వెంబడిస్తున్నాయి. వాళ్ళ మనస్సుల్లోని భయం తాలూకు ప్రతిబింబాల్లా.

డాక్టర్ ఇంజెక్షన్ చేసి మందులేవో రాశారు. నడుస్తానన్నా వినకుండా మళ్ళీ తన భుజా



డాక్టర్ దయాకర్ కొత్తగా జాయినయిన నర్సుతో చెప్పాడు. పేషెంట్ని ప్రక్క థియేటర్‌లోకి మార్చు అని.

"ప్రక్క థియేటర్‌లో ఏం పిక్చర్ ఆడుతోంది సార్ ? అమాయకంగా అడిగింది కొత్త నర్సు.

ప్రొద్దుటూరు —చందూ వంశీ

ఆ రోజు ఉదయం మా ఇంటి నిండా సందడి. అమ్మయితే ఎంత హడావుడి పడిందో... నాన్న మొహంలో ఎంత గర్వమో ! ఉండదు మరి... ఆఫీసు మేనేజర్ స్వయంగా వచ్చి అటెండర్ని అభినందిస్తుంటే. ఏకంగా పత్రికాఫీసే మా ఇంట్లో తిష్ఠవేసింది. స్టాఫంతా నన్ను పిలిచి అనేక ప్రశ్నలు సంధించారు. అంతమంది అభినందనల తాయిలాన్ని ఎక్కడ దాచుకోవాలో తెలియక ఉక్కిరిబిక్కిరైపోయాను.

లపై పడుకోబెట్టుకుని ఇంటికి తీసుకునివచ్చారు నాన్న. బెడ్ మీద పడుకోబెట్టి విసనకర్రతో విసురుతుండగా కరెంటు వచ్చింది. ఫ్యాన్ స్పీడు పెంచమన్నారు. కాస్సేపు కూచుని అమ్మకు అనేక రకాల జాగ్రత్తలు చెప్పి డ్యూటీకి వెళ్ళిపోయారు.

మరుసటి రోజు స్కూలుకు బయల్దేరుతుండగా నాన్న నిద్ర లేచారు. దగ్గరకు రమ్మని పిలిచారు.

"ఏమ్మా —ఒంట్లో ఎలా వుంది ? స్కూలుకు వెళ్ళగలవా ?" చేతిని పట్టుకు చూస్తూ అడిగారు.

"బాగానే ఉంది డాడీ... వెళతాను" అన్నాను.

"నీ ఇష్టం —ప్రోగ్రెస్ రిపోర్ట్ మీద సైన్ చేసేశాను. పట్టుకెళ్ళు" అని మళ్ళీ పడుకున్నారు.

నా కెందుకో పెద్ద పెట్టున ఏడవాలనిపించింది. లోలోపల బాధ సుడులు తిరుగుతోంది. మార్కుల గురించి ఒక్క మాటైనా అనకపోవడం నన్ను వేధిస్తోంది. కనీసం భయపెట్టడం కోసం గదుముతూ మాట్లాడినా బాగుండేది.

రెండు మూడు రోజుల అంతర్మథనం అనంతరం నా మార్కుల తగ్గుదల వెనుక టీ. వీ. తప్ప మరింకేం శత్రువుల హస్తమూ లేదన్న విషయం బయటపడింది.

నాలో పట్టుదల పెరిగింది. బోల్డంత సమయాన్ని టీ. వీ. మోహాన పారెయ్యడం మానేసి చదువు కోసం కేటాయించాను. ఆ వయసుకే నేనలా ప్రతీకారంతో రగిలిపోతూ చదవడం అమ్మా నాన్నలకు ఆశ్చర్యం కలిగించింది.

అందుకే... అమ్మా తరచూ అంటుండేది... 'వాడు జగమొండండీ... పట్టుకున్నాడంటే ఓ పట్టాన వదిలిపెట్టడు' అని ... ప్చ్ ... నిజమే! తర్వాత్తర్వాత ఆ మొండితనమే నన్ను రాక్షసుడిలా మార్చింది.

ఏడో తరగతి చివరి పరీక్షలు ముగిశాయి.

ఆ రోజు ఉదయం మా ఇంటి నిండా సందడి. అమ్మయితే ఎంత హడావుడి పడిందో... నాన్న మొహంలో ఎంత గర్వమో ! ఉండదు మరి... ఆఫీసు మేనేజర్ స్వయంగా వచ్చి అటెండర్ని అభినందిస్తుంటే. ఏకంగా పత్రికాఫీసే మా ఇంట్లో తిష్ఠవేసింది. స్టాఫంతా నన్ను పిలిచి అనేక ప్రశ్నలు సంధించారు. అంతమంది అభినందనల తాయిలాన్ని ఎక్కడ దాచుకోవాలో తెలియక ఉక్కిరిబిక్కిరైపోయాను.

ఆ రోజు పేపర్ అందరి చేతుల్లోకీ మారుతోంది. అందులో మొదటి పేజీలో నా ఫోటో —రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ —గత నాలుగు సంవత్సరాల రికార్డును బద్దలు చేస్తూ సాధించిన మార్కుల సంఖ్య —

అందరూ కుటుంబ సభ్యుల్లా కూచుని భోం చేశారు. నలుగురైదుగురు అంకుల్స్ మంచి బహుమతులు ఇచ్చారు. హోదా చిన్నదైనా నాన్నకున్న 'అభిమానం' సముద్రమంత అని అర్థమైంది నాకు.

తొమ్మిదో తరగతిలో ప్రవేశించాక ఒకానొక 'శుభ' ముహూర్తాన నిఖిల్ పరిచయమయ్యాడు. వాళ్ళ నాన్నగారికి ఈ ఊరికి ట్రాన్స్ఫర్ అయిందట. తరగతిలో కొత్తగా చేరాడు. ఖరీదైన డ్రస్సులు వేసేవాడు. మాటలు కూడా ఖరీదుగానే ఉండేవి. దేన్నీ లక్ష్యపెట్టేవాడు కాదు. నాకు ఫ్రెండ్ అయ్యాడు.

ఓ రోజు వాళ్ళింటికి తీసుకుని వెళ్ళాడు. అదేదో రాజభవనంలా ఉంది. వాళ్ళ డాడీని, మమ్మీని పరిచయం చేశాడు. తన రూమ్కి తీసుకెళ్ళాడు. మెత్తటి పరుపు వేసిన బెడ్డు, టీ. వీ., వీ. సి. ఆర్., బుక్స్ రాక్, డ్రాయింగ్ టేబుల్, క్యాసెట్స్ బాక్స్, వాష్ బేసిన్, ఎటాచ్ బాత్రూమ్స్ —సకల సౌకర్యాలూ సమకూర్చిన ఆ రూమ్ వాడికొక్కడికే ప్రత్యేకం అంటే ఓ పట్టాన నాకు నమ్మకం కలుగలేదు.


బెడ్ మీద కూచోమన్నాడు. తటపటాయిస్తూ కూచున్నాను. టి. వి. ఆన్ చేశాడు. రిమోట్ కంట్రోల్తో రక రకాల ఛానల్స్ మార్చాడు. ఓ ఛానల్లో పాటలొస్తుంటే —అది ఉంచమన్నాను. పని మనిషి రెండు కప్పుల్తో హార్లిక్స్ తెచ్చింది.

రోజూ సాయంత్రం స్కూలు వదిలిపెట్టగానే నిఖిల్ వాళ్ళింటికి వెళ్ళేవాణ్ణి. ఆదివారం, సెలవు రోజుల్లో పూర్తి సమయం అక్కడే !

"నిఖిల్ మ్యాథ్స్లో వెరీ పూర్. రోజూ కాస్సేపు మా అబ్బాయికి చెప్పు కిరణ్ అంటూ వాళ్ళ డాడీ తెగ బతిమిలాడాడు మమ్మీ" —అంతే తేలిగ్గా అతికేలా అబద్ధం ఆడగలనన్న సంగతి అప్పటిదాకా నాకే తెలియదు.

నిఖిల్ వాళ్ళింట్లో ఉన్నంతసేపూ టీ. వీ. ముందే కూచునే వాళ్ళం. హిందీ, తమిళం, తెలుగు సినిమాల పాటలు చూసేవాళ్ళం. ఎందుకో ఎంతసేపు చూసినా తనివితీరేది కాదు. మనిషిని అమాంతం ఆకర్షించగల అయస్కాంత కణాలతో 'బుల్లితెర' తయారు చేశారని నా ప్రగాఢ నమ్మకం ! మధ్య మధ్యలో నిఖిల్ హీరోయిన్ల అందాల్ని వర్ణిస్తుండేవాడు. వాన పాటల్లో తడిసిన అవయవాల ఎత్తుపల్లాల్లపై మా చూపులు గడ్డకట్టేవి. అర్ధ నగ్న వస్త్ర ధారణలేని పాత పాటలేవైనా వస్తే అర్జెంటుగా మార్చి పడేసే వాళ్ళం. అసల లాంటి పాటలు ప్రసారం చేస్తున్న వారి మీద బోల్డంత కోపం వచ్చేది.

రాత్రి ఇంటి దగ్గర పుస్తకం తెరిచి చదువు మొదలు పెట్టగానే అక్షరాలన్నీ అల్లుకుపోయేవి. పుస్తకం మీద టీ.వీ. తెర ప్రత్యక్ష



"ప్రలోభపెట్టడమంటే ఏమిటీ ?" తమ నాయకుని అడిగాడు గోవర్ధనం.

"ఒక్క సీటు మద్దతిస్తే మిమ్మల్నే ప్రధానిని చేస్తామని చెప్పడం" చెప్పాడు ఆ యువ నాయకుడు.

రామసముద్రం
బి. చంద్రశేఖరయ్య

మయ్యేది. అందులో రంగు రంగుల దృశ్యాలు కనిపించేవి. రంభ, రమ్యకృష్ణ, ఇంద్రజ, ఊర్మిళ, రోజా... కవ్విస్తూ కళ్ళ ముందు నిలిచేవారు. మనసు లగ్నమయ్యేది కాదు. అమ్మా — నాన్నలు గుర్తొచ్చి అప్పుడప్పుడూ చదవడానికి విఫలయత్నం చేసేవాణ్ణి. కంటితుడుపు చర్యగా తప్ప మనస్ఫూర్తిగా చదివేందుకు నేను చాలా దూరమయ్యానన్న సంగతి స్పష్టంగా తెలుస్తూనే ఉంది.

నాలో వికారమేదో అల్లుకుపోతున్నట్లు అర్థమవుతూనే ఉంది. దారే వెళుతున్నప్పుడు నాకు తెలియకుండానే నా చూపులు ఆడవారి వక్షస్థలాల మీద వాలేవి. నిస్సిగ్గుగా అమ్మాయిల అందాల మీదికి దాడి చేసేవి. లోలోపల మానవీయ చర్యలేవో వికటిస్తున్నట్లు అనుమానంగానే ఉండేది.

* * * *

ఆ రోజు ఆదివారం ఉదయం... నిఖిల్ వచ్చి నన్ను హడావుడిగా వాళ్ళింటికి లాక్కెళ్ళాడు. వాళ్ళింట్లో ఎవరూ లేరు. తలుపులన్నీ బిగించాడు. వాడి రూములో టీ. వీ. ఆన్ చేశాడు. ముందేదో పేర్లు, కొద్ది కొద్దిగా అశ్లీల దృశ్యాలు వచ్చాయి. కాసేపటికి చిక్కుముడి విడిపోయింది. పూర్తిగా. పూర్తి నగ్నంగా యువతీ యువకులు —జంటలు జంటలు —జట్లు, జట్లుగా కామకేళీ విలాసాల దృశ్యాలు తెరపై విచ్చుకున్నాయి. అప్పటికర్థమైంది... అది బి. ఎఫ్. క్యాసెట్టని. ఆబగా, ఆదుర్దాగా చూశాం. శరీరం నిండా ప్రకంపనలు. గొంతెండిపోతున్న భావం. ఒళ్ళు వేడెక్కింది. గుండె వేగం పెరిగింది. సమస్త ప్రపంచమూ అదృశ్యమై కళ్ళ ముందు కేవలం ఆ దృశ్యాలు మాత్రమే మిగిలాయి.

మధ్యాహ్నం రెండు కావస్తుండగా తలుపులు తెరిచాం. ఏం గమనించాడో ఏమో వాడు నన్ను హడావుడిగా స్కూలు వైపు లాక్కెళ్ళాడు. మాకు ముందు కొద్ది దూరంలో సరోజ స్కూల్లోకి వెళుతూ కనిపించింది. ఆ పాప ఏడో తరగతి చదువుతోంది.

మేం కూడా స్కూల్లోకి మళ్ళాం. స్కూలు తోటలో పనిచేసే రాములు ఎదురై 'ఏంటి బాబు ఇప్పుడొత్తన్నారు?' అంటూ పలకరించాడు.

'అబ్బే ఏం లేదు. కాసేపు ఆడుకుందామని' నిఖిల్ జవాబిచ్చాడు.

'ఆడుకోండి కానీ... ఆ మూల పోలీసు జవాన్లు క్యాంపు ఏశారు. ఆల్ల దగ్గరికి ఎల్లమాకండి' అని చెప్పి బయటికి వెళ్ళిపోయాడు.

రాములు సరోజ కూడా ఇదేమాట చెప్పినట్లు మాకర్థమైంది. నిఖిల్ నన్ను ఓ రూములోకి తీసుకెళ్ళాడు. అక్కడ సరోజ బెంచి మీద కూర్చుని చదువుకుంటోంది.

'సరోజా ! ఏంటీ ఇక్కడికొచ్చి చదువుకుంటున్నావు?' —నేనే పలకరించాను ఆప్యాయంగా.

"ఏం చేయను? ఇంట్లో ఒకటే టీ. వీ. గోల. ఇంట్లో వాళ్ళే కాక చుట్టుప్రక్కల వాళ్ళంతా చేరారు.

అది సినిమా హాల్లా తయాయింది. ఇక్కడైతే ప్రశాంతంగా ఉంటుందని వచ్చా. కిరణ్ —లాస్టియర్ నీకు సైన్స్‌లో నైంటీ ఎయిట్ వచ్చాయి కదూ" —సరోజ.

"అవును..."

"నేనూ అదే టార్గెట్ పెట్టుకున్నాను. బట్ — షార్ట్ ఆన్సర్ క్వశ్చన్స్ విషయంలో నాకు స్కోర్ రావడంలేదు." —సరోజ.

"దాని కెందుకు బాధ పడ్డం? ఎలా చదవాలో కిరణ్ చెప్తాడ్లే... మేం తోటలో కూర్చుని చదువు

తోటలోకి వెళ్ళాం... కనుచూపుమేర మనుషులెవరూ లేరు.. స్కూలు బిల్డింగ్‌కు అనుకుని మెత్తటి గడ్డి పెరిగింది. అక్కడ నీడగా ఉంది. ముగ్గురం కూర్చున్నాం. సరోజ సైన్సు బుక్ తెరిచి నాకిచ్చింది. కొన్ని ప్రశ్నలు గుర్తు పెట్టి చదవమన్నాను.

కుంటాం. నువ్వూ వస్తావా?" నిఖిల్ ఆహ్వానం వెనుక విషం మరుగుతోందని అప్పటికి అణుమాత్రమైనా ఊహించలేదు నేను.

తోటలోకి వెళ్ళాం... కనుచూపుమేర మనుషులెవరూ లేరు.. స్కూలు బిల్డింగ్‌కు ఆనుకుని మెత్తటి గడ్డి పెరిగింది. అక్కడ నీడగా ఉంది. ముగ్గురం కూర్చున్నాం. సరోజ సైన్సు బుక్ తెరిచి నాకిచ్చింది. కొన్ని ప్రశ్నలు గుర్తుపెట్టి చదవమన్నాను.

సరోజకు కొద్ది దూరంలో మేమిద్దరం కూచున్నాం. నిఖిల్ జేబులోంచిచిన్న పుస్తకం ఏదో తీసి నాకిచ్చాడు. అందులో పరమ అశ్లీల చిత్రాలు న్నాయి. చదవడం మొదలుపెట్టాను. అంతా పచ్చి బూతు రచన. చదువుతుంటే ఒంట్లో లావా పెల్లుబుకుతునన్న భావన... నరనరాన విస్ఫోటనలు....

నిఖిల్ వైపు చూశాను... నిఖిల్ సరోజ వైపు అదోలా చూయించాడు.

సరోజ చాలా అందంగా కనిపిస్తోంది. ఎర్రగా, బొద్దుగా అప్సరసలా కనిపిస్తోంది. గాలికి స్కర్టు పైకెగిరి కనిపిస్తున్న కాళ్ళు కవ్విస్తున్నాయి.

ఉదయం క్యాసెట్టు కళ్ళముందు తిరగనారంభించింది.

మెదడు నిండా బుసలు కొడుతున్న సర్పాలు.

వేడివేడి నిశ్వాసల్లో కమ్ముకొంటున్న మైకం.

గుండెల్లో మదపుటేనుగుల ఘీంకారం.

నఖశిఖపర్యంతం పెనవేసుకుపోయిన మూర్ఖపు తమకం.

మౌన సంభాషణతోనే ఇద్దరం ఒక అవగాహనకొచ్చాం.

పాశవికంగా సరోజపై విరుచుకుపడ్డాం.

గొంతు తడి ఎండిపోయేలా గుక్కపట్టి ఏడుస్తూ హృదయవిదారకంగా ఆర్తనాదాలు చేసినట్లు... లీలగా గుర్తు!

మా ఇద్దరికీ ఉన్మాదపు మత్తు దిగి మనుషులుగా స్పృహ వచ్చేసరికి సరోజ స్పృహ కోల్పోయి ఉంది.

భయం పాము నా ఒంటి మీద జరజరా పాకింది.

'ఇప్పుడెలా?' అని బిక్కమొగం వేశాను.

నిఖిల్ చెప్పాడు.

ఘోరం, దారుణమన్నాను. అలా కాకపోతే ఇద్దరం కటకటాల పాలవుతామన్నాడు. స్కూలు నుంచి వెలివేస్తారన్నాడు. నాకు అమ్మానాన్నలు గుర్తొచ్చారు. ముఖ్యంగా నాన్న ప్రతిష్ఠ గుర్తొచ్చింది. నిఖిల్ ఉపాయంతో కొంత సురక్షితంగా బయటపడొచ్చు అనిపించింది. ఒప్పుకున్నాను.

ఇద్దరం కలిసి సరోజను దారుణాతి దారుణంగా... ఆతర్వాత తొంబై ఎనిమిది మార్కుల సరోజ శవాన్ని పోలీసులు జవాన్ల క్యాంపు వెనుక పడేశాం.

ఒక్క క్షణం సరోజ ముఖంలోకి చూడాలన్పించింది. బావురుమని దిక్కులు పిక్కటిల్లేలా ఏడ్వాలనిపించింది.

అవేమీ చేయనీయకుండానే నిఖిల్ నన్ను లాక్కెళ్ళిపోయాడు.

తర్వాత నెల రోజుల జీవచ్ఛవ జీవనం!

మేం అనుకున్నట్లుగానే అనుమానం జవాన్ల మీదికి మళ్ళింది. కేసు నడిచింది. సిబిఐ రంగంలోకి దిగింది. చట్టం తన పని తాను చేసుకుపోయింది.

నన్ను అరెస్టు చేశారు. నిఖిల్ వాళ్ళు ఊరొదిలి ఎటు వెళ్లారో అర్థం కాలేదు.

నేరం వెనుక నా పాత్రేమిటో కోర్టుకు స్పష్టంగా విశదీకరించాను.

తీర్పు వెలువడింది.

యావజ్జీవ ఖైదు. ప్చ్... చాలా చిన్న శిక్ష! ఒక కిరాతకుడికి ఒక శిక్షా? కానే కాదు!

ఇంతకీ నా ఉచ్ఛ్వాస నిశ్వాసలైన అమ్మానాన్నలు బతికే ఉన్నారంటారా?

ఏమో?! నిజంగా వాళ్లు బతికే ఉండాలి!

★